8 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 13 | శుక్రవారము : నెల్లూరు : 9—1—42 | సంచిక 3

# యుద్ధపురాణం

పసిఫిక్‌లో జపాన్ యుద్ధగమనం - మిత్ర మండలివారి సమిష్టికృషి - బర్మాలో చైనీయుల సహాయం - రష్యాలో జర్మనీ పలాయనం - లిబియాలో ఇటలీ అపజయం - చైనాలో జపాన్‌కు చెంపదెబ్బ ........................

మా ప్రత్యేక అంతర్జాతీయ విలేఖరి.

## పసిఫిక్ రంగం:

### మనిలా పతనం - బాంగ్‌షా యుద్ధం:

పసిఫిక్ రంగంలో యుద్ధం తీవ్రంగా సాగుతూంది. ఫిలిప్పైనుదీవుల ముఖ్యపట్టణం మనిలా జపానీయుల వశమయింది. మనిలా అఖాత ద్వారంలో ఉండే కవిటే నావికాశ్రయం శత్రువుల చేజిక్కింది. దీనికి అభిముఖంగా ఉండే ద్వీపం కారిగిడార్ కోటపై తమ ధాటిని జపానువారు చూపిస్తున్నారు. మనిలాకు వాయువ్యంగా ఒక ప్రదేశంలో అమెరికన్ సైన్యాలు జపానువారి పటాలాన్ని 4 తేదీ ఆదివారం ఓడగొట్టారు. ఇక్కడ యుద్ధం సాగుతూనేవున్నది. మనిలా రక్షణకు కాకపోయినా ఫిలిప్పయిన్ దీవుల రక్షణకి తగు సిబ్బంది సరిగా తయారు చేయలేదని ప్రజాసామాన్యం గొణుగు పెడుతూనే ఉంది. ఉన్నట్టుగా ఉండి హవాయి ద్వీపాలలోని హీలో రేవు పట్టణం మీదనున్నూ, మావీ ద్వీపంలోని కహులూయీ మీదనూ, కాగీద్వీపం పైనవుండే నావిలివిలి పైనను జపానువారు దాడిచేసి అధికనష్టం కలిగించి వచ్చామని జనవరి 5 తేది టోక్యో వార్త తెలుపుతుంది. మనిలా పతనంతో జపాను పసిఫిక్ రంగంలో గొప్పబలం చేకూరిందన్నమాటే. అసలు ఏ ఉద్దేశంతో జపాను ఆర్భాటం చేయడానికి మొదలుపెట్టిందో అందులో కొంతకు కొంత నెరవేరినట్టుగానే అనుకోవచ్చు. కొరియా, మంచూకో, మధ్యచైనా, హాంకాంగు, ఇండో చీనా, థాయిలాండ్, పూర్తిగా వశమవడమే గాకుండా ఫిలిప్పయినుదీవులు ఇప్పుడు హస్తగతమవడానికి సిద్ధంగా ఉంటూన్నవి. థాయిలాండులో విమానాశ్రయాలను నిర్మించుకొన్నది. అంతేకాకుండా తూర్పుగా తనపైన్యాల్ని వ్యాపకం చేయించి బంగాళాఖాతంవైపు బర్మా హద్దులోని విక్టోరియాపాయింట్ విమానాశ్రయాన్ని లోంగదీసుకొన్నది. మలయాలో తనవిజృంభణాన్ని సాగిస్తున్నది. పెరాంగు వశమవడమే తరువాయి 'ఇపో' (సింగపూరునకు 800 మైళ్ల ఉత్తరంగా ఉండే ప్రదేశం) తగరపుగనుల ప్రదేశం జపానువశమైపోయింది. దీనికి ఉత్తరంగా బ్రిటిష్ సేనలు తగ్గిపోయినవి. మలయా పశ్చిమతీరంలో పేరాక్, బెర్నాక్ నదీ ముఖద్వారాలవద్ద జపాను సేనలు దిగినవి. అంతేకాకుండా ఇపోకు ఆగ్నేయంగా 100 మైళ్ల దూరంలో ఉండే క్వాంటన్ విమానాశ్రయం (సింగపూరు నుంచి 200 మైళ్లు) జపానీయుల వశమయింది. అంటే సింగపూరు విమానాశ్రయాన్ని మట్టుమట్టేయడానికి జపాను కాయుశక్తులా పని చేస్తున్నదన్నమాట. మనిలా పతనంతో డచ్ తూర్పిండియా దీవులపైకి దాడితీయడం ప్రారంభించింది. డచ్ తూర్పిండియాదీవులలో న్యూగినీ, బోర్నియో, సుమిత్రాలు ప్రపంచంలోని ద్వీపాలకన్నింటికన్నా పెద్దవైనవి. న్యూగినీ మూటిలో రెండు పాళ్లు బ్రిటిషువారి నిలవరంగానూ, బోర్నియో మూడవవంతు బ్రిటిషుదిగాను ఉన్నవి. ప్రస్తుత కాలంలో కావలసిన ముడిసరకులు ఈద్వీపులలో అధికంగా ఉన్నవి. సుమత్రా, మలయానుంచి మలాకా జలసంధివల్ల వేరుచేయబడివుంది. సియాంనకు అనతిదూరంలోనే ఉంది. కాబట్టి ఈ దీవులకు జపానీయులబాధ అధికంగా ఉంది. బోర్నియోలోని సారవాక్‌లో కొంతప్రదేశాన్ని దాని ముఖ్యపట్నం కూచింగ్‌ను జపానువారు ఆక్రమించుకొన్నారు. ఆస్ట్రేలియావారేమైనా పైకిరావలెనో అనే అభిప్రాయంతో ఆస్ట్రేలియా ఉత్తర కోస్తాలో పోర్టుడార్విన్ పైన విమానదాడుల్ని జపాను సాగిస్తుంది. సింగపూరునుంచి బోర్నియో, సుమాత్రాలమధ్యఉండే జావా ముఖ్యపట్టణం బటేవియాకు 509 మైళ్లు, మనిలాకు 1400 మైళ్లు. ఈద్వైపునుంచి సింగపూరుపై దాడికన్నా మలయా వైపుగా సింగపూరుపై దాడి జపానుకు సులభం. అందువల్ల జపాను మలయా యుద్ధరంగంలో తీవ్రగమనం సాగిస్తుంది.

## బర్మాపై దాడి:

ఇంతటితో ఊరకుండక బర్మాలోని రంగూనుపై విమానదాడులు చేస్తున్నారు. ప్రాణహాని మొదటి దాడిలో అధికంగా ఉన్నా తరువాత దాడులలో అంతగాలేదు. విక్టోరియా పాయింట్ ఉత్తరంగా బర్మాహద్దులలో జపాను సేనలకున్నూ, బ్రిటిషు సేనలకున్నూ సంఘర్షణ జరిగింది. జపానీయులు తరుమబడిరి. తూర్పు సరిహద్దులో థాయిలాండు వైపుగా జపానీయులు తమ సైనిక కేంద్రీకరణం గావించియున్నారు. వారిని అరికట్టడానికి సరిగా ఆహద్దులలో బ్రిటిషు సేనలున్నూ చైనావారి సేనలున్నూ నిలిచియున్నవి. ఒకవేళ థాయిలాండులోపలికి బ్రిటిషు మిత్రమండలి సేనలు చొచ్చుకొని పోవచ్చు. ఈసందర్భంలో చైనీయులు చాల సహాయం చేస్తున్నారు. ఉత్తర చైనాలో చాంగ్షావద్ద జపానీయులను చైనాసేనలు అరికట్టి నిలిపి జపానువారిని ఓడగొట్టినవి. 50 వేల జపానీయులు చచ్చిరని వార్త. చైనాప్రభుత్వం పసిఫిక్ రంగంలో జపానీయులను బ్రిటిషువారితో చేతులు కలిపి పుటమార్చడానికి పూనుకొన్నది.



ఆస్ట్రేలియా ట్యాంకుదళములలో సైకిలుశాఖ దృశ్యము.

## రూజ్వెల్టు - చర్చిల్ సంభాషణలు


రూజ్వెల్టు - చర్చిల్ సంభాషణల ఫలితంగా దూరప్రాచ్యంలో మిత్రమండలి రాజ్యాలన్నీ చేరి తమ యుద్ధకాండను నడిపించ గలందులకుగాను సేనానాయకత్వాన్ని ఈ క్రిందివిధంగా నియమించారు. పసిఫిక్ రంగంలో నైరృతిభాగ ప్రదేశానికంతా ప్రధాననాయకుడిగా ప్రస్తుతం హిందూదేశ సర్వసేనాని ఆర్చిబాల్డు వేవెల్ గారిని నియమించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆసియా నావికాదళాధికారి అడ్మిరల్ హార్ట్ గారు వేవెల్ నాయకత్వంక్రింద నావికా యుద్ధాన్ని నడుపుతారు. భూయుద్ధంలో చైనా సర్వాధికారి మార్షల్ చెంకాయ్‌షేక్‌ను సర్వసేనానిగా నియమించారు. ఈవిధంగా మిత్రమండలి రాజ్యాలు ఏకనాయకత్వంక్రింద పనిచేస్తుండడం చాలా ఉపయోగకరమైన [illegible]షం. థాయిలాండు విమానాశ్రయాలపై మిత్రమండలి వైమానికదళం బాంబులువేసి నాశనంచేస్తున్నవి; ఈ సంయుక్త ప్రతిఘటనవలన ఫలితం మనం చూడవలసిఉన్నది.

## పాశ్చాత్యరంగం:

రష్యాయుద్ధం చురుకుగా సాగుతూంది. జర్మనులను రష్యన్లు తరిమి కొడ్తున్నారు. క్రైమియా రంగంలో జర్మన్లనుండి రష్యను తీసికొన్నారు. కెర్చి, ఫియొడోసియాలు రష్యన్ల వశమైనవి. మాస్కో రంగంలో జర్మనులు వెనుకకు తగ్గిపోతున్నారు. ఈ యుద్ధవిషయాన్ని తెల్పుతూ మాస్కోనుంచి తిరిగివచ్చిన ఈడెన్ బ్రిటిషు విదేశాంగమంత్రి ఇట్లన్నాడు. "రష్యన్ వలికి జర్మన్లు సిద్ధపడలేరు. ఇప్పుడు దాని తీవ్రతఅంతా వారు భరించవలసివస్తున్నది. జర్మన్ సేన అతితీవ్రంగా దెబ్బతింటున్నది." ఏనాటికైనా జర్మనీ సర్వాధికారి హిట్లర్ తనసైనికుల్ని ఉద్దేశించి "మార్చి 1942 లో రష్యను ధ్వంసం చేస్తాను!" అని అన్నాడు. తనసేనలు పిరికిదనం చెందుతూన్నవేమో అనే అభిప్రాయంతో హిట్లర్ స్వయముగా మాస్కో రంగానికి పోయ్యాడు. ఈ సంవత్సరం ఫిన్లాండు యుద్ధం మానుకుంటే బాగుంటుందని అనుకొంటున్నట్లు తెలుస్తున్నది.

లిబ్యాయుద్ధరంగంలో బ్రిటిష్‌సామ్రాజ్యసేనలు అత్యంత జయప్రదంగా యుద్ధం సాగించినవి. బార్డియా పతనమయింది. లిబ్యాఅంతా వశమై

—కొరవ 5-వ పేజీలో




## వార్తలు

12-వ ఉపాధ్యాయ పండిత పరిషత్తు గత 24, 25 తేదులలో గుంటూరుజిల్లా దుగ్గిరాల గ్రామంలో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి యాజమాన్యమున జరిగింది. ఉపాధ్యాయులూ, పండితులు, కవులు ఇందులో పాల్గొనిరి.

*

శ్రీ [illegible] గారి మూడవ వార్షికోత్సవము [illegible] గత [illegible] 5 నుండి 20 వ వరకు జయప్రదంగా జరిగెను. పోటీ పందెములు, ఉత్సవాలు, బాలబాలిక వినోదరంగములు జరిగినవి. 23 రజత పాత్రలు 50 రజతపతకములు, 90 బహుమతులు పంచిపెట్టిరి. బ్రాహ్మణోత్తరగారు 48 సంవత్సరములు యిచట మిషనరీగా వుండిరి.

★

మూరూరు పేట జ్ఞానోదయ మండలివారి యాజమాన్యమున ఈ 2, 3 తేదులలో శ్రీ భాస్కర పత్తి సత్యనారాయణగారు 'పరమార్థ సాధనము' 'దివ్యజ్ఞానము' అను విషయములమీద ఉపన్యసించిరి.

★

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారికి సర్ బిరుదమును, కొండి రామమూర్తిగారికి సి. ఐ. యి. బిరుదమును ప్రభుత్వమువారు ప్రసాదించారు.

*

### రాజకీయఖైదీల విడుదల.

డిఫెన్సు చట్టముక్రింద అరెస్టుకాబడిన 578 ఖైదీలలో 268 ని విడుదల చేయవలసినట్లు తీర్మానించారు. మిగతావారు డిఫెన్సుచట్టముక్రింద కే గాకుండా మలబారు నిరసనదినమున జరిగిన గలాటాలలో అరెస్టయినవారు, మెట్టమూరు యితర చోట్ల పోలీసు ఉద్యోగులను హత్య చేసినవారు కలరు.

2. విప్లవ సారస్వతమును పంచిపెట్టినవారు, దౌర్జన్యమును పురికొల్పే సమాచారములు పంచిపెట్టినవారు కలరు.

3. సత్యాగ్రహంతో కూడా యుద్ధము ఇవ్వరాదని తిరుగుబాట్లు చెయ్యమనీ, విద్వేషమును ప్రేరేపించినవారును కలరు.

మూడవతరగతివారిలో ఎక్కువమందికి మాఫీ యివ్వవలసినట్లును, తీవ్రనేరం చేసినవారు పూచీ యివ్వవలసినట్లును కోరబడిరి.

★

రేణిగుంటలో రంగమ్మ అనువామెను నల్లమ్మ, మునెమ్మ అనువారు బలవంతముగా చేయి పట్టుకొని వలస లాగే నూనెలోపెట్టి కాల్చిరని చంద్రగిరి జాయింటు మేజస్ట్రేటుగారు ఇద్దరు ముద్దాయిలకు చెరి 6 మాసములు శిక్ష, నూరు రూప్యములు జుల్మానా విధించెను.

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.